ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.02.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఆరు రోజుల పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు.
2. దేశంలోని బహుళ అంచెల భద్రతా వ్యవస్థలో - ఆపరేషన్ సిందూర్ అంతర్-సేవా సమన్వయాన్ని ప్రదర్శించిందని - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. దేశవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రస్తుతం ఏడు లక్షల మందికి పైగా బాలికలు చదువుకుంటున్నారని ప్రభుత్వం తెలిపింది.
4. ఐసిసి పురుషుల అండర్-19 క్రికెట్ వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న జింబాబ్వేలోని బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది.

----------------------

**REV. PREZ VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఆరు రోజుల పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ఒడిశాలోని బాలాసోర్‌లోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొని, అక్కడ కొత్తగా నిర్మించిన ఆడిటోరియంను ప్రారంభిస్తారు. బుధవారం రాష్ట్రపతి రైరంగ్‌పూర్‌లోని మహుల్దిహాలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత మాధ్యమిక పాఠశాలలో భాంజ్‌బీర్ సునారం సోరెన్ విగ్రహాన్ని ఆవిష్కరించి, విద్యార్థులతో ముచ్చటిస్తారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, ఆసుపత్రి, ఓయూఏటీ క్యాంపస్, ఆర్చరీ సెంటర్, నగర సుందరీకరణ, డ్రైనేజీ ఆధునీకరణ వంటి వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి,

శంకుస్థాపనలు చేస్తారు. ఈ నెల 6వ తేదీన సిమ్లిపాల్‌లో గిరిజన వర్గాల మహిళలు, యువతతో రాష్ట్రపతి ముచ్చటిస్తారు. భువనేశ్వర్‌లో గ్లోబల్ ఫైనాన్స్ అండ్ టెక్నాలజీ నెట్‌వర్క్ తో కలిసి ఒడిశా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'బ్లాక్ స్వాన్ సమ్మిట్ - ఇండియా' కార్యక్రమానికి హాజరవుతారు. ఈ నెల 7వ తేదీన, రాష్ట్రపతి ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో 'బస్తర్ పండమ్ 2026' ఉత్సవాన్ని ప్రారంభిస్తారు.

**NSD**

**-------------------------**

**RAJNATH-ICG**

దేశంలోని బహుళ అంచెల భద్రతా వ్యవస్థలో - ఆపరేషన్ సిందూర్ అంతర్-సేవా సమన్వయాన్ని ప్రదర్శించిందని - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఐసిజి 50వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ మంత్రి.. ఐసిజిని దేశ సముద్ర జలాల సరిహద్దులో పటిష్టమైన భద్రతా వ్యవస్థగా అభివర్ణిస్తూ.. దేశానికి సేవ చేయడంలో సరైన అర్థాన్ని ప్రదర్శించిందని అన్నారు. సముద్ర సున్నితత్వం పెరిగిన సమయంలో ఈ ఆపరేషన్ నిర్వహించారని, ఐసిజి సత్వరం దృఢంగా స్పందించిందని, ముందుగానే వ్యూహాత్మక బలగాలను మోహరించిందని, పశ్చిమ తీరం వెంబడి నిఘాను పెంచిందని తీరప్రాంతం, క్రీక్ ప్రాంతాలలో అధిక అప్రమత్తత కొనసాగించిందని మంత్రి అన్నారు. ఉగ్రవాదం, ఆయుధాలు, మానవ అక్రమ రవాణాను నిరోధించడం నుండి ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రించడం వరకు ఐసిజి అప్రమత్తంగా ఉందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

**-------------------------**

**FINANCE MINISTRY - GDP**

2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వాస్తవ **GDP** 7.4 శాతం వృద్ధి చెందుతుందని, నామమాత్రపు **GDP** వృద్ధి 8 శాతంగా ఉంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేంద్ర బడ్జెట్‌లో 2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం నామమాత్రపు **GDP** 10 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక

సంఘం సిఫార్సుల ద్వారా రాష్ట్రాలకు పంచుతున్న మొత్తం వనరులు 2026-27లో 16.56 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2026-27లో మూలధన వ్యయం 17.15 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు.

**NSD**

---------------------------

**SBI-BUDGET**

ప్రపంచ పోటీతత్వంతో కూడిన ఆవిష్కరణలు భారత్ ను ప్రపంచ కేంద్రంగా మార్చే దిశగా 2026-27 కేంద్ర బడ్జెట్ ఒక ముఖ్యమైన ముందడుగు అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు సెట్టి అన్నారు. నిన్న లోక్‌సభలో సమర్పించిన బడ్జెట్‌ను ప్రశంసిస్తూ సెట్టి... ఈ సంవత్సరం బడ్జెట్ గ్రామీణ, పట్టణాల మధ్య సమతుల్యతను పాటిస్తూ.. పన్ను అంచనా వేయగలదని అన్నారు. ఇప్పుడు గంధం, జీడిపప్పు, మత్స్య సంపద వంటి అధిక విలువ కలిగిన ఉత్పత్తులపై దృష్టి పెడతామని పేర్కొన్నారు. సేవలు, పర్యాటకం, ఆర్థిక వ్యవస్థ, విద్యపై బడ్జెట్ లో ప్రాధాన్యతలు పెరిగాయని శ్రీనివాసులు సెట్టి అన్నారు.

**NSD**

---------------------------

**LS - GIRL EDUCATION**

దేశవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రస్తుతం ఏడు లక్షల మందికి పైగా బాలికలు చదువుకుంటున్నారని ప్రభుత్వం తెలిపింది. ఈరోజు లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్... వారిలో రెండు లక్షల మందికి పైగా బాలికలు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు, లక్షా 77 వేల మంది షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు, రెండు లక్షల 64 వేల మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందినవారని చెప్పారు. ఈ వర్గాల బాలికల కోసం ప్రాథమిక స్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పథకం – 2004 జూలైలో ప్రారంభించారు. వెనుకబడిన వర్గాల బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా విద్య అందుబాటులో ఉండేలా నాణ్యమైన విద్యను అందించడమే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను స్థాపించడం వెనుక ఉన్న లక్ష్యం అని మంత్రి అన్నారు.

పాఠశాలల్లో బాలికల స్థూల నమోదు నిష్పత్తి కూడా పెరిగిందని, ఇది ఒక మంచి సంకేతమని మంత్రి అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి వారికి సాధికారత కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని ప్రతి జిల్లాలో బాలికల హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని ప్రధాన్ తెలిపారు.

**NSD**

**--------------------------**

**JAISHANKAR - US VISIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అమెరికాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈ రోజు బయలుదేరి వెళతారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఏర్పాటు చేసిన కీలక ఖనిజాల మంత్రుల సమావేశంలో జైశంకర్ పాల్గొంటారు. ఈ మంత్రుల సమావేశం స్వచ్ఛ ఇంధన పరివర్తన, కీలక ఖనిజాల రంగంలో వ్యూహాత్మక సహకారంపై దృష్టి సారిస్తుందని - విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా డాక్టర్ జైశంకర్ అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులతో కూడా సమావేశమవుతారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**--------------------------**

**INDIA CHINA FLIGHT**

దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత ఎయిర్ ఇండియా - ఈరోజు ఢిల్లీ నుండి షాంఘైకి నాన్-స్టాప్ విమాన సర్వీసును తిరిగి ప్రారంభించింది. పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా తిరిగి ప్రారంభించిన నాన్-స్టాప్ విమాన సర్వీసు ప్రారంభోత్సవానికి కాన్సుల్ జనరల్ - ప్రతీక్ మాథుర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని షాంఘైలోని భారత కాన్సులేట్ జనరల్ - సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. మెరుగైన విమాన సర్వీసులు రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు, వ్యాపారం, పర్యాటకం, వాణిజ్యం, సాంస్కృతిక మార్పిడిని పెంచుతాయని కాన్సుల్ జనరల్ చెప్పారు.

**NSD**

**--------------------------**

**U-19 CRICKET - IND VS PAK**

ఐసిసి పురుషుల అండర్-19 క్రికెట్ వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న జింబాబ్వేలోని

బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్ధేశించిన 253 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 46.2 ఓవర్లలో 194 పరుగులకే ఆలౌట్ అయింది.

మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 49.5 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. వేదాంత్ త్రివేది అత్యధికంగా 68 పరుగులు చేశాడు. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ నెల 4న సెమీ ఫైనల్ లో ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది. మరో సెమీఫైనల్‌లో రేపు ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. సెమీఫైనల్ విజేతలు ఈ నెల 6న జరిగే ఫైనల్లో తలపడతారు.

**NSD**

**-------------------------**

**NT. WPL CRICKET**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న వడోదర - కోటంబిలోని BCA స్టేడియంలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ - UP వారియర్స్ పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన UP వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 122 పరుగులు చేసింది. 123 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 18.4 ఓవర్లలో ఐదు వికెట్లకు 126 పరుగులు చేసింది.

**NSD**

**-------------------------**

**U-19 CRICKET - IND VS PAK**

In the ICC Men's Under-19 Cricket ODI World Cup, India defeated arch rivals Pakistan by 58 runs at the Queens Sports Club in Bulawayo, Zimbabwe yesterday. Chasing a target of 253 runs, Pakistan were bundled out for 194 in 46.2 overs. For India, Ayush Mhatre and Khilan Patel took three wickets each, while RS Ambrish, Henil Patel, Kanishk Chouhan and Vihaan Malhotra claimed a wicket each. Kanishk Chouhan was declared Player of the Match.

Earlier, Vedant Trivedi's fighting half-century and a crucial partnership between Kanishk Chouhan and Khilan Patel helped India to post 252 on board in 49.5 overs. Vedant Trivedi scored 68. With this

victory, India entered the semifinal and will take on Afghanistan on 4th of this month. In the other semifinal Australia will meet England on 3rd. The winners of semifinal will meet in the summit clash on 6th February.

**CB/CRICBUZZ/0410**

**SHUKLA MP-I**
**02.01.2026**
**REV. PREZ VISIT**

President Droupadi Murmu will be on a six-day visit to Odisha and Chhattisgarh beginning today. During the visit, the President will attend the convocation ceremony of Fakir Mohan University at Balasore and inaugurate its newly constructed Auditorium. On Wednesday, the President will unveil the statue of Bhanjbir Sunaram Soren and interact with students at Government Girls' Higher Secondary School, Mahuldiha, Rairangpur. She will also inaugurate and lay foundation stones for various projects such as the Government Ayurveda Medical College and Hospital, OUAT Campus, Archery Centre, City **beautification** and drainage upgradation projects. The President will interact with women and youth of tribal communities at Simlipal on the 6th of this month. She will also grace the 'Black Swan Summit, India' being organised by the Government of Odisha in collaboration with Global Finance and Technology Network at Bhubaneswar. On the 7th of this month, the President will inaugurate the 'Bastar Pandum 2026' festival at Jagdalpur in Chhattisgarh.

**GAURAV NP-I**
**01.02.2026**
**RAJNATH-ICG**

Defence Minister Rajnath Singh has said that Operation Sindoor displayed seamless inter-service coordination within the country's multi-layered maritime security system. The Minister said this while addressing the 50th Raising Day celebrations of Indian Coast Guard, ICG in New Delhi. Describing ICG as a wall of trust on the country's maritime border, Mr Singh said it demonstrated the true meaning of service to the nation. The Minister said the operation was carried out during a time of heightened maritime sensitivity, and the ICG responded quickly and firmly, deployed strategic assets in advance, enhanced surveillance along the western coast, and maintained high alertness in coastal and creek areas. Mr Singh said ICG remains vigilant on every front, from preventing terrorism, arms and

human trafficking to controlling other illegal activities. He termed ICG as one of the strongest pillars of national security, which has been transformed into a massive, modern, and powerful force equipped with advanced ships, helicopters, modern aircraft and best technologies.

**<><>PRIYA/RISHU/2109 HRS**

**GAURAV EP-I**

**01-02-2026**

**INDIA CHINA FLIGHT**

Air India today resumed non-stop Delhi to Shanghai flight marking a renewed chapter after nearly six years. Consulate General of India in Shanghai said in a social media post that Consul General Pratik Mathur was Chief Guest at the inaugural ceremony of Air India's resumed non-stop flight at Pudong International Airport. In his remarks, Consul General highlighted how enhanced air links will boost people-to-people contacts, business, tourism, trade, and cultural exchanges between the two nations. He also highlighted growth opportunities offered by India's booming economy and India's fast growing civil aviation sector with rapid airport expansions, UDAN connectivity, and global partnerships driving growth and opportunities.

**<><>Suparna/2014 hrs**

**GAURAV EP I 1.2.26**

**FINANCE MINISTRY - GDP**

Finance Ministry has highlighted that India’s real GDP is estimated to grow by 7.4 per cent in 2025-26, with nominal GDP growth at 8 per cent. The Ministry said in a statement that in the Union Budget, nominal GDP is projected to grow by 10 per cent over the First Advance Estimates of 2025-26. The services sector remains the primary growth driver, expanding by 9.1 per cent. Total resources shared with States through the Finance Commission route are estimated at 16.56 lakh crore in 2026-27. The effective capital expenditure in 2026-27 is estimated at 17.15 lakh crore rupees.

**Suparna/Aditya/2029 hrs**

**JEETENDRA NP-II 01.02.2026**

**NT. WPL CRICKET**

In Women's Premier League Cricket, Delhi Capitals secured a convincing five-wicket win against the UP Warriorz in the final league stage fixture at the BCA Stadium in Kotambi, Vadodara tonight. With this victory, the Delhi Capitals are into the eliminators of the ongoing tournament. The Jemimah Rodrigues-led side eliminated two-time champions Mumbai Indians, who finished fourth and UP Warriorz, who finished last in the standings. Delhi ended their league stage campaign in third place with six points in eight matches. Apart from Delhi, Gujarat Giants, who finished second and Royal Challengers Bengaluru, who topped the charts, have qualified for the playoffs of the ongoing WPL 2026 season. After being asked to bat first, UP Warriorz were restricted to a modest 122 for eight in the stipulated 20 overs. For the Delhi Capitals, Marizanne Kapp scalped a three-wicket haul. Chinelle Henry and Shree Charani bagged two wickets apiece. Minnu Mani took one wicket. Marizanne Kapp was declared Player of the Match. Chasing 123 runs, Delhi Capitals made 126 for five in 18.4 overs. Laura Wolvaardt with 47 was the top scorer for Delhi Capitals while skipper Jemimah Rodrigues made valuable unbeaten 34 runs. For UP Warriorz, Deepti Sharma scalped two wickets while Shikha Pandey, Deandra Dottin and Sophie Ecclestone took a wicket each.

**CRICBUZZ/CB/2318HRS**

**NEELAM DP-I**

**02.01.2026**

**JAISHANKAR - US VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar will embark on a 3 day visit to the United States starting today, with a key focus on participation in the Critical Minerals Ministerial meeting convened by Secretary of State Marco Rubio. The Ministry of External Affairs in a statement said that the Ministerial meeting will focus on supply chain resilience, clean energy transitions, and strategic cooperation in critical minerals. It added that Dr Jaishankar will also hold meetings with senior members of the US administration during the visit.

**PALLAVI/ROHAN/1139 HRS**

**NEELAM DP-I 02.01.2026**

**SBI-BUDGET**

State Bank of India Chairman Challa Sreenivasulu Setty has said that Union Budget 2026-27 is a significant step towards making India a global hub for innovation and advanced manufacturing with global competitiveness. Hailing the Budget that was presented in Lok Sabha yesterday, Mr Setty said that this year's budget maintains policy continuity, tax predictability while attempting a fine balance between rural and urban, legacy and sunrise sectors. SBI Chairman noted that the focus will now be on high value products such as sandalwood, cashews, and fisheries. He added that emphasis on services, tourism, orange economy and education is timely and complementary to infrastructure expansion and connectivity.

**SHIVANG/ANKIT/1150 HRS**

**NEELAM::DIVYA DPP 02.01.2026**

**LS - GIRL EDUCATION**

Government has said that over seven lakh girls' students are currently enrolled in Kasturba Gandhi Balika Vidyalaya across the country. Replying to supplementaries in the Lok Sabha today, Union Education Minister Dharmendra Pradhan said, of them, more than two lakh girls are from Scheduled Castes, one lakh 77 thousand from Scheduled Tribes, and two lakh 64 thousand are from Other Backward Classes. Kasturba Gandhi Balika Vidyalaya scheme was launched in July 2004, for setting up residential schools at primary level for girls of these communities. He said, the objective behind establishing Kasturba Gandhi Balika Vidyalya is to ensure access and quality education to girls from disadvantaged groups by setting up residential schools.

The Minister also informed that the gross enrolment ratio of girls in schools has also increased which is a good sign. He said, the government is committed to promote education among girls and make them empower. Mr Pradhan said, in the Union Budget 2026-27 the government has also announced setting up girl's hostels in every district of the country.

**<><>DIPENDRA/ANAND/1151**